క్లుప్తంగా

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి

చొప్పదండి: వచ్చే ఇంటర్ పరీక్షల్లో చొప్పదండి కళాశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జి.జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం సందర్శించారు. అధ్యాపకులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శరత్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌వైకే ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

చొప్పదండి: రుక్మాపూర్ శివారు మోడల్ స్కూల్‌లో శనివారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఎన్‌వైకేతోపాటు నవరతం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. స్పోర్ట్స్ కిట్లు, సర్టిఫికెట్లు, మెమెంటోలు, పతకాలు అందించారు. ఎంఈవో శ్రీనివాస దీక్షితులు, ప్రిన్సిపాల్ సుధాకర్, క్లబ్ అధ్యక్షుడు సాయి గణేశ్, వలంటీర్లు చల్ల అనూష్, ఆకాశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ బల్మూరి రాక

హుజూరాబాద్: హుజూరాబాద్‌కు ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ రానున్నారని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుడిపాటి జయపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత తెలిపారు. ఉచిత నేత్ర వైద్యశిబిరంలో పాల్గొంటారని, ఇతర కార్యక్రమాల్లో సైతం పాల్గొంటారన్నారు.

హద్దులు ఏర్పాటు

మానకొండూర్: అన్నారం శివారులోని ఊర చెరువు ఆక్రమణకు గురవుతోందని అన్నారం మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు, గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ రాజేశ్వరి సమక్షంలో చెరువు హద్దులు ఏర్పాటు చేశారు. చెరువు ఆక్రమణకు గురి కాకుండా కందకం తవ్వి హద్దులు పెట్టారు.

ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం



రత్నంను సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్: ఎంఐఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన వేల్పుల రత్నంను కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. దాట్ల ప్రభాకర్, ఇమ్మడి దయాకర్, రామ్ సారయ్య, రామ్ రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, వెంకన్న, తొగరు స్వామి, ఇమ్మడి వేణు, సిరికొండ సమ్మయ్య, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు..

సైదాపూర్: సంతోషిమాత మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఐకేపీ సిబ్బంది మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్‌ను శనివారం ఐకేపీ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఐకేపీ ఏపీఎం కుమారస్వామి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సమ్ము రజిత, సీసీలు రమేశ్, పర్శరాములు, శ్రీనివాస్, రంజిత్, కిశోర్, గీతారాణి, వీవో, వీవోఏలు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం



విరాళం అందజేస్తున్న దంపతులు

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అన్నదాన ట్రస్టుకు పట్టణానికి చెందిన ఎలిగేటి సూర్యకళ-రాములు దంపతులు శనివారం రూ.54,616 విరాళం అందించారు. ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్‌గౌడ్‌కు విరాళం అందజేశారు. ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణగౌడ్, దండె సత్యానందం, ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్‌గౌడ్, పొరండ్ల భాస్కర్, పోతు రాజ్‌కుమార్, కల్లేటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మానసాదేవి ఆలయానికి..



విరాళం అందజేస్తున్న సంతోష్-మాధవి

గన్నేరువరం: ఖాసీంపేట గ్రామంలోని శ్రీమానసాదేవి ఆలయానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రానికి చెందిన చిట్టుమల్ల సంతోష్-మాధవి వారి కుటుంబ సభ్యులతో కలిసి రూ.25,516 శనివారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. సభ్యులు, అర్చకులు వారికి తీర్థప్రసాదాలను అందజేసి సన్మానించారు. గౌరవ అధ్యక్షుడు బద్దం నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న స్వాములు, భక్తులు

ఆలయంలో అష్టోత్తర శతనామార్చన

శంకరపట్నం: వంకాయగూడెం అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం ఆంజనేయస్వామి అష్టోత్తర శతనామార్చన, ఆకుపూజ, లక్ష్మీగణపతి సహిత ఆంజనేయస్వామి హోమం ఆలయ అర్చకుడు సుమన్‌శాస్త్రి నిర్వహించారు. తనుకు గౌతంరాజ్, అనూఫ్, రవితేజ, రాజ్యలక్ష్మి, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

హుజూరాబాద్: పట్టణంలోని 26వ వార్డులో శనివారం పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక భూమి పూజ చేశారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.5లక్షలు మంజూరయ్యాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య-నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. మున్సిపల్ ఏఈ సాంబరాజు, వినయ్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

అభాగ్యులకు 'అభయ'ం

- స్వచ్ఛంద సేవకులే కార్యనిర్వాహకులు



మానకొండూర్ రూరల్: సమాజ సేవే పరమావధిగా భావించి చుట్టూ కష్టాల్లో ఉన్నవారికి ఎంతో కొంత మంచి చేయాలన్న ఆలోచనతో 2006 సంవత్సరంలో అభయ ఫౌండేషన్‌ను సుంకు బాలచంద్ర స్థాపించారు. ఉన్నత చదువులు చదివి రూ.లక్షల ఆదాయాన్ని వదులుకొని స్వచ్ఛంద సేవలో జీవితాన్ని అంకితం చేస్తున్న సుంకు బాలచంద్ర జీవితం.. సమాజంలో స్వచ్ఛంద సేవలు చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆదర్శం.

సేవా కార్యక్రమాలు

దక్షిణ భారతదేశంలో 3 రాష్ట్రాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వందలాది మంది స్వచ్ఛంద సేవకుల సహాయ సహకారాలతో అభయ ఎన్నో సేవలను అందిస్తోంది. అభాగ్యులు, అనాథలకు ఆశ్రయం కల్పించడం, 12వేల మంది నిరుద్యోగ యువతకు ఉచితంగా ఉపాధి శిక్షణ ఇప్పించడం, చలికాలంలో ఇప్పటివరకు లక్ష దుప్పట్లు, ఎండాకాలంలో 10వేల గొడుగులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో లక్షలాది మందికి నిత్యావసర సరుకులు, 800 మంది పేద విద్యార్థులకు ఉచిత బోధన, అభయ సంస్కార కేంద్రాల ద్వారా 1,200 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఉచిత బోధన, 300 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు, అనారోగ్యంతో ఉన్న వెయ్యి మందికి వైద్య సదుపాయం, అమ్మాయిల భద్రతకు పాఠశాలలో అభయ భవిత కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నన పొందింది. కరోనా మహమ్మారి సమయంలో దక్షిణ భారతదేశంలోని లక్షలాది మందికి నిత్యావసర సరుకులు, మాస్కులు, సానిటైజర్లు, మందులు, పీపీఈ కిట్లు, ఆక్సిజన్ మిషన్లు అందించి ప్రాణాలు కాపాడారు.

బాధితులకు సాయం

కేరళ, ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కశ్మీర్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో వరద బాధితులకు దుప్పట్లు, చాపలు, మందులు, ఆహారం అందించారు. నేపాల్ భూకంప, ములుగు అగ్ని ప్రమాద, వయనాడ్ విలయ, మున్నేరు వరద ముంపు బాధితులకు నిత్యావసర సరుకులను అందజేశారు.

దాతల సహకారం



ఫౌండేషన్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఎంతోమంది దాతలు, కార్పొరేట్ సంస్థలు ముందుకొచ్చి తోచిన సాయాన్ని అందిస్తున్నారు. రీగల్ రెకోన్సిర్డ్, సీసీఎల్, ఎఫ్5, నార్త్ ఆంగ్లియా, సింప్లిఫై, శివశక్తి, నాట్కో, లారాస్ ల్యాబ్ తదితర సంస్థలు తమ వార్షిక ఆదాయంలో కొంత శాతాన్ని అభయ సంస్థకు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. – సుంకు బాలచంద్ర, ఫౌండర్, చైర్మన్

18 ఏళ్లుగా సేవలో..



సంస్థ 18 సంవత్సరాల నుంచి చేస్తున్న సేవా కార్యక్రమాల్లో జీతం తీసుకోకుండా స్వచ్ఛందంగా సేవకులు పాల్గొనడం గరివ్వించదగ్గ విషయం. సమాజానికి హితం చేయాలనే సంకల్పంతో ఉన్నవారు, చదువుకుంటున్న విద్యార్థులు, గృహిణులు, వృత్తి నిపుణులు, ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండటంతో.. సంస్థ పనులు నిరాటంకంగా సాగుతున్నాయి. అన్ని రంగాలకు చెందినవారు భాగస్వాములై సంస్థ పురోగతికి తోడ్పాటునందిస్తున్నారు. – శివకృష్ణ, సెక్రటరీ, అభయ ఫౌండేషన్

సాయం చేసేందుకు సిద్ధం



దేశంలో ఎక్కడ ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి అభయ సిద్ధంగా ఉంది. ఇప్పటికే రూ.కోట్లతో సంస్థ నిస్వార్థమైన సేవలందిస్తోంది. 2006లో ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పుడు అభయ విద్యాప్రోత్సాహాన్ని అందివ్వడంతో ఎంసీఏ పూర్తి చేసి ఉన్నత ఉద్యోగంలో స్థిరపడి సంస్థలో సేవలందిస్తున్నా. – కృష్ణవేణి రంగారావు, డైరెక్టర్

సంస్థ ప్రోత్సాహం మరువలేనిది



జిల్లా కోఆర్డినేటర్‌గా సంస్థలో సేవలందించడం అదృష్టంగా భావిస్తున్నా. సంస్థ మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. కొన్నేళ్లుగా జిల్లాలోని మారుమూల గ్రామాల్లో పర్యటిస్తూ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుశిక్షణ, మెహందీ, కుట్లు, అల్లికలు నేర్పించి ఆర్థికంగా ఎదుగుదలకు సాయమందించడం తృప్తిగా ఉంది. – అరుణ ప్రభంజన్, జిల్లా కోఆర్డినేటర్



హుజూరాబాద్: ఏకశిల పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శిస్తున్న విద్యార్థిని



రామడుగు: మాట్లాడుతున్న ఎస్సై శేఖర్



గాగిరెడ్డిపల్లిలో గణిత ఉపాధ్యాయురాలు ప్రేమలతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



శంకరపట్నం: విద్యార్థులు తయారు చేసిన గణిత విషయాలు

పాఠశాలల్లో గణిత దినోత్సవం

హుజూరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, జెడ్పీ బాలికల పాఠశాల, డిగ్రీ కళాశాల, న్యూ శాతవాహన, టెట్రాహెడ్రాన్, మాంటిస్సోరి, విజ్ఞాన్, ఆదర్శ, న్యూ కాకతీయ, వివేకవర్ధిని, కేరళ, కృష్ణవేణి, అల్ఫోర్స్, శ్రీకాకతీయ, మండలంలోని ఏకశిల పాఠశాలల్లో గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు.

చెల్పూర్ గ్రామంలో మండలస్థాయి గణిత ప్రతిభ పోటీలు జరిగాయి. జిల్లాపరిషత్ విభాగంలో చెల్పూర్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థిని మేరీ ఏంజెల్ ప్రథమ స్థానంలో నిలవగా, జె.పద్మిని ద్వితీయ స్థానంలో, జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలకు చెందిన జి.శివాని తృతీయ స్థానంలో నిలిచారు.

మానకొండూర్: గణిత దినోత్సవాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించారు. విద్యార్థులు గణిత సంబంధమైన వివిధ రకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస అయ్యంగార్, మహిపాల్‌రెడ్డి, జోసెఫ్, రాము, సుభాషిని, పద్మ, మాధవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చొప్పదండి: ఆర్నకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో శ్రీనివాస దీక్షితులు అధ్యక్షతన గణిత క్విజ్, గణిత మేళా, రామానుజంపై వకృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కానిగంటి రాజమౌళి, గోళ్ల గంగాధర్, లక్ష్మణ్‌కుమార్, హరిత, వెంకటేశ్వర్‌రావు, ప్రార్థన, శ్రీకాంత్, ఉమాదేవి, అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు.

ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ముఖ్యం

రామడుగు: ప్రతి విద్యార్థి జీవితంలో రాణించాలంటే క్రమశిక్షణ చాలా ముఖ్యమని రామడుగు ఎస్సై వి.శేఖర్ అన్నారు. వెలిచాల జిల్లాపరిషత్, రామడుగులోని విన్నర్స్ పాఠశాలల్లో శనివారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నం రమేశ్, భాగ్యలక్ష్మి, విన్నర్స్ పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్‌గౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, అలీముద్దీన్, నగేశ్, దత్తాత్రి, రామస్వామి, పుష్పలత, మహేందర్ పాల్గొన్నారు.

చిగురుమామిడి: గాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత, చిన్న ముల్కనూర్ ఆదర్శ పాఠశాలల్లో నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ హర్జిత్‌కౌర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంకరపట్నం: వెంకటేశ్వర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గణిత విషయాలు, చిత్రాలను ప్రదర్శించారు. కేశవపట్నం మోడల్ స్కూల్‌లో నివాళి అర్పించారు.

వీణవంక: ఘన్ముక్కుల మోడల్ స్కూల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయులు కిషన్‌దాస్, హాలీమాబీ, సందీప్ ఉన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మండలస్థాయి గణిత పోటీలు నిర్వహించారు. ఎంఈవో హేమలత సర్టిఫికెట్లు అందజేశారు.

రైతు కుటుంబానికి చేయూత

చొప్పదండి: చాకుంట గ్రామానికి చెందిన సాయిల్ల కొమురయ్య అనే రైతు మృతిచెందగా.. మృతుడి కుటుంబ సభ్యులకు చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంజూరైన రూ.15వేల ఆర్థిక సాయాన్ని సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి శనివారం అందించారు. సభ్యుల మృతి సమయంలో వారి కుటుంబానికి ఆసరాగా రూ.15వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సొసైటీ డైరెక్టర్ లంబు రాజిరెడ్డి, సీఈవో తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న మల్లారెడ్డి

నియామకం

జమ్మికుంట: మడిపల్లి గ్రామంలో బీజేపీ ఎన్నికల అధికారి అలివేలు సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో 209, 210 బూత్ కమిటీల అధ్యక్షుల ఎన్నికను శనివారం నిర్వహించారు. ఎక్కటి శ్రీధర్, మూగల మొగిలిని ఎన్నుకున్నారు. మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యామ్, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్‌రావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి రామిడి సురేందర్‌రెడ్డి, నాయకులు ఎక్కటి హరీశ్, నాగపూరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా వరుకోలు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా వినోద్‌కుమార్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.



శంకరపట్నం: అంబాల్‌పూర్ గ్రామంలో మంచినీటి పైపులైన్ లీకేజై నీరంతా వృథాగా పోతోంది. మరమ్మతు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
కృష్ణప్రసాద్, ఎంపీడీవో, శంకరపట్నం, సెల్ నంబర్: 9989930713

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227



మైలారంలో వంటకాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



గాగిరెడ్డిపల్లిలో వంటకాలు చూపిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో ఆహారోత్సవం

మానకొండూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఆహారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. తల్లిదండ్రులు స్థానికంగా దొరికే కూరగాయలు, పదార్థాలతో రుచికరమైన వివిధ రకాల వంటకాలను తయారు చేసి పాఠశాలకు హాజరు కాగా.. ప్రతి పాఠశాలలో ఆహారోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి శ్రీమధుసూదనాచారి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లింగాపూర్‌ను సందర్శించి ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించారు.

చొప్పదండి: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పోషణ ఆహారోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు సమావేశాలకు తప్పకుండా హాజరై విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, పాషా, వీరేందర్, సమత తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మైలారం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ ఆహారోత్సవం, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఆహార పదార్థాలను ప్రదర్శించారు.

చిగురుమామిడి: సుందరగిరి, గాగిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వంటకాలు ప్రదర్శించారు. విద్యార్థులకు రుచి చూపించారు. ఎంఈవో పావని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని బాలుర ఉన్నత, మాచనపల్లి యూపీఎస్ పాఠశాలల్లో ఆహార దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు వంటకాలను తయారు చేసి వాటి పోషకాలను వివరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంకరపట్నం: తాడికల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. వంటకాలను విద్యార్థులు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించారు.

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



కౌశిక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ సీఎం



హుజూరాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, నాయకులు

హుజూరాబాద్: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను కలిశారు. ఆశీర్వాదం తీసుకున్నారు.

హుజూరాబాద్ బీఆర్‌ఎస్ నాయకులు హైదరాబాద్‌కు వెళ్లి కౌశిక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎండీ అర్షద్, తొగరు భిక్షపతి, తాళ్లపెల్లి వెంకటేశ్, కానిగంటి శ్రీనివాస్, మండ సతీశ్, పోతిరెడ్డి భాస్కర్ తదితరులున్నారు.

పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక-శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ హాజరయ్యారు. కౌన్సిలర్ ప్రతాపతిరుమల్‌రెడ్డి, అపరాజ ముత్యంరాజు, తొగరు సదానందం, మొలుగూరి సృజన, కుమార్, లావణ్య, సుశీల, ముక్క రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బీఆర్‌ఎస్ అర్బన్ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో సీనియర్ నాయకుడు పర్లపల్లి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొలుగూరి దిలీప్ ఆధ్వర్యంలో జమ్మికుంట బాలికల పాఠశాలలో మొక్కలు నాటారు. పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వీణవంక: మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బీఆర్‌ఎస్ నాయకులు నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులున్నారు.

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బైండోవర్

చొప్పదండి: గ్రంథాలయ సంస్థ కరీంనగర్ జిల్లా మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకొని తహసీల్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. కేటీఆర్‌పై కేసు నమోదు నేపథ్యంలో ఎటువంటి ఆందోళనలు చేపట్టకుండా ఆయనను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. 6 నెలల వరకు ఎటువంటి ఆందోళనల్లో పాల్గొనకుండా బైండోవర్ చేసినట్లు చెబుతున్నారు. ఎన్ని అక్రమ నిర్బంధాలు విధించినా ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని రవీందర్ రెడ్డి అన్నారు. తన బైండోవర్‌ను ఖండించారు. ప్రాణం ఉన్నంత వరకు చొప్పదండి ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని, కేటీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

కేసు నమోదు

జమ్మికుంట: భూ వివాదంలో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ వరంగంటి రవి శనివారం తెలిపారు. నాగంపేట గ్రామానికి చెందిన ఏనుగుల కుమారస్వామి అనే వ్యక్తి వ్యవసాయ భూమిలో అదే గ్రామానికి చెందిన కప్పల ప్రవీణ్ అనే వ్యక్తి ఆక్రమించాడని బాధితుడి ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బైక్ ఢీకొట్టిన ఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. హన్మకొండ జిల్లాకు చెందిన భాషబోయిన మహేందర్, భార్య రజిత బైక్‌పై వెళ్తున్న క్రమంలో పట్టణ శివారులో వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన దాట్ల అజయ్ అనే వ్యక్తి అజాగ్రత్తగా బైక్‌పై వచ్చి ఢీకొట్టాడు. మహేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా: 9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్: రాజశేఖర్ - 9618304759
చొప్పదండి: ముండయ్య - 7997958217
మానకొండూర్: మహేశ్ - 9573106760
హుజూరాబాద్: రాములు - 9160083195
టోల్ ఫ్రీ నం.: 1800 425 9899